పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



మున్సిపల్ కమిషనర్‌కు ట్రాక్టర్ కీ అందజేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి, జూలై8: పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదని, వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముందని శానిటేషన్‌పై మున్సిపల్ అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయరమణారావు సూచించారు. పట్టణ ప్రగతి నిధుల నుంచి రూ. 45,35, 325తో కొనుగోలు చేసి ఐదు ట్రాక్టర్లను సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బల్దియా చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి మాట్లాడుతూ.. పెద్దపల్లి దినాదినాభివృద్ధి చెందుతుందని, కొత్తగా ఏర్పడిన కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేశామని చెప్పారు. పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. వన మహోత్సవంలో భాగంగా పట్టణంలో 1.25 లక్షల మొక్కలు నాటడంతో పాటు వాటి రక్షణ బాధ్యత బల్దియా అధికారు లు, సిబ్బందిదేనని స్పష్టం చేశారు. నూతన మున్సిపల్ భవన నిర్మాణం 3 మాసాల్లో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. మున్సిపల్ భవనాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాల్లో రాజీపడద్దని, సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు.

వార్డు సందర్శన...

వార్డు సందర్శనలో భాగంగా న 24, 25 వార్డులలో ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులు కలిసి పర్యటించారు. ప్రజల సమస్యలు తెలుసుకోంటూ ముందుకు కదిలారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. నాటడం జరుగుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సి లర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు శ్రీనివాస్, పస్తం హన్మంత్, లైసెట్టి భిక్షపతి, గాదె మాధవి, భాగ్యలక్ష్మి, నూగిళ్ల మల్లయ్య, రాజం మహంత కృష్ణ కార్తీక్, అమ్రేశ్, ఎరుకల రమేష్, పైడ రవి, పీ శ్రీకాంత్, సురేందర్ సన్నీ, చంద్రమౌళి, ఫహిం, సంపత్, మేనేజర్ శివప్రసాద్, ఏఈ సతీష్, స్వరాజ్ ట్రాక్టర్ షో రూం మేనేజర్ చెలుకల రాజేందర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హైవేలో భద్రత ప్రమాణాలు పాటించాలి

రాజీవ్ రహదారిపై పర్యటిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

జ్యోతినగర్, జూలై 8: అధిక వాహనాల రద్దీతో ఉండే హైదరాబాద్ టు రామగుండం ప్రధాన రాజీవ్ హైవేలో రహదారి భద్రత ప్రమాణాలు పాటించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హెచ్‌కెఆర్ రోడ్‌వేస్‌కు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం అధికారులతో కలిసి రాజీవ్ హైవేను పరిశీలించిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలపై వెంటనే స్పందించాలన్నారు. ఆర్ఎఫ్‌సీఎల్, సింగరేణి, జెన్‌కో సంస్థలు సహకరించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, తహసీల్దార్ కుమారస్వామి, ఎన్టీపీసీ ఎజీఎం హెచ్‌ఆర్ బిజోయ్‌కుమార్ సిక్దర్, విద్యుత్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

ప్రజావాణి అర్జీలకు ప్రత్యేక ప్రాధాన్యం

- కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, జూలై8: ప్రజావాణిలో వచ్చిన అర్జీలకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తూ సమస్యలను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు జీవీ శ్యామ్‌ప్రసాద్‌లాల్, అరుణశ్రీ తో కలిసి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులకు పంపించి, త్వరగా పరిష్కరించాలని చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఒక సమస్యపై అర్జీదారు పదే పదే కలెక్టరేట్ చుట్టూ తిరగకుండా అధికారులు సమస్యకు సంబంధించిన రికార్డులను క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ విడుదల...

ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనే వారు తమ వివరాలను వచ్చే నెల 3లోగా పంపాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఇంటింటా ఇన్నోవేటర్ -2024 పోస్టర్‌ను కలెక్టర్ విడుదల చేశారు. ఇక్కడ డీఈవో డీ మాధవి, కలెక్టరేట్ సీ సెక్షన్ పర్యవేక్షకుడు బండి ప్రకాశ్, ఈడీఎం కవిత, ఇన్నోవేషన్ మిత్ర మునీందర్ ఉన్నారు.

బదిలీల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ జిల్లాలో పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల్లోని నిబంధనల ప్రకారం నాలుగేళ్లు ఒకే చోట సర్వీసు పూర్తి చేసిన సిబ్బందిని తప్పనిసరిగా బదిలీ చేయాలని, అదే సమయంలో రెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులు బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, ఈనెల 9 నుంచి 12 వరకు బదిలీకు దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసుల వివరాలు శనివారం వరకు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పల్లెలను ఆదర్శంగా నిలిపి ఘనత కేసీఆర్‌దే



ఆత్మీయ సన్మానంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, జూలై 7: తెలంగాణ పల్లెలను ఆదర్శంగా నిలిపిన ఘనత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో అంతర్గాం మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణ, మాజీ వైస్ ఎంపీపీ మట్టు లక్ష్మీ మహేందర్‌రెడ్డి, పెద్దంపేట మాజీ ఎంపీటీసీ కొలిపాక శరణ్య మధూకర్‌రెడ్డిలకు చందర్ ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా పల్లె ప్రగతి కార్యక్రమంతో ప్రతి గ్రామంలో వైకుంఠధామం, హరితహారంలో మొక్కలు నాటడం, చెత్త సేకరణకు ట్రాక్టర్ల ఏర్పాటుతో గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దారన్నారు. తిరిగి కేసీఆర్ నాయకత్వం కావాలని ప్రజలు కోరుకంటున్నారని తెలిపారు. ఇక్కడ కార్పొరేటర్ కల్వచర్ల కృష్ణవేణి భూమయ్య, బీఆర్ఎస్ నాయకులు పీటి స్వామి, నడిపెల్లి మురళీధర్‌రావు, నారాదాసు మారుతి, అచ్చెవేణు, చెలకలపల్లి శ్రీనివాస్, అనుముల కళావతి, ఈదునూరి నర్సింగ్, సట్టు శ్రీనివాస్, మహేందర్, ఇరుగురాళ్ల శ్రావణ్, కోడి రామకృష్ణ, కర్రీ ఓదెలు, మాజీ సర్పంచ్‌లు బండారి ప్రవీణ్, ధర్మాజీ కృష్ణ, తుంగపిండి సతీశ్, ధరిణి రాజేశ్, కొల్లూరి సతీశ్, మల్లయ్య ఉన్నారు.

తెలంగాణ బొగ్గు గనులను

సింగరేణికి కేటాయించాలి

కేంద్రమంత్రిని కోరిన గని కార్మిక సంఘాలు

గోదావరిఖని, జూలై 7: తెలంగాణ ప్రాంతంలోని బొగ్గు గనులను సెక్షన్ఎ/17(ఏ) ఎంఎండీఆర్ 1957 ప్రకారం సింగరేణి గనులను కేటాయించాలని ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, బీఎంఎస్ నాయులు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో మంత్రిని కలిసిన నాయకులు వినతిపత్రం అందజేసి విన్నవించారు. ఇప్పటికి వేలంలో పెట్టిన కోయగూడెం, సత్తుపల్లి 3, శ్రావణపల్లి 3, కల్యాణిఖని బ్లాక్‌లను సింగరేణికి కేటాయించాలని, సత్తుపల్లి బ్లాక్‌కి ప్రవేటు వ్యక్తులకు ఇస్తే ఓబి పోయడానికి స్థలం లేదని, ఇల్లందులోని కోల్ బ్లాక్ షెడ్యూల్ ఏరియాలో ఉందని దానినని ప్రవేటు వారికి కేటాయించడం చట్ట విరుద్ధమన్నారు. మిగిలిన బ్లాక్‌లను వేంలో పెట్టిన ఏవరు ఆసక్తి చూపలేదని వాటిని నామినేసన్ పద్ధతి ద్వారా సింగరేణికి కేటాయించాలన్నారు. వీకే 7, ఆర్‌పీఓ సీ, ఇల్లందు 21 ఇంక్లయిన్‌కి పర్యావరణ అనుమతులు రాక ఉత్పత్తి తగ్గుగుతన్నదన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల హైపవర్ వేతనాల అమలుపై చర్చించారు. స్పందించిన మంత్రి సింగరేణికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇతర రాష్ట్రాల్లో సింగరేణి విస్తరణకు కృషి చేస్తానని పేర్కొనట్లు తెలిపారు. ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధానకార్యర్శి రాజ్‌కుమార్, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్, సీనియర్ వైఎస్ ప్రెసిడెంట్ నరసింహరెడ్డి, సెంట్రల్ క్యాంపెనింగ్ ఇన్‌చార్జి వికాస్‌కుమార్, బీఎంఎస్ నాయకులు పులి రాజిరెడ్డి, రమాకాంత్, రిటైర్డు పెన్షన్ సంఘం నాయకులు జెవీ దత్తాత్రేయ, కేఆర్‌సీ రెడ్డి ఉన్నారు.

ఎన్టీపీసీలో రీజియన్ క్రీడా పోటీలు

జ్యోతినగర్, జూలై 8: ఎన్టీపీసీ పర్మినెంట్ టౌన్‌షిప్‌లోని మహాత్మగాంధీ స్టేడియంలో ఎన్టీపీసీ సదరన్ రీజియన్ క్రీడా పోటీలు సోమవారం హోరాహోరీగా కొనసాగాయి.క్రికెట్ మొదటి మ్యాచ్‌లో సింహాద్రి ఎన్టీపీసీ, కుడిగి ఎన్టీపీసీ జట్లు పోటిపడగా సింహాద్రి జట్టు విజయం సాధించింది. రెండో మ్యాచ్‌లో వల్లూరి ప్రాజెక్టు జట్టు, ఎస్ఆర్‌హెచ్‌క్యూ జట్టు తలపడగా ఎస్ఆర్‌హెచ్‌క్యూ జట్టు గెలుపొందింది. స్పందన క్లబ్‌లో మహిళా విభాగం ఉద్యోగు లకు జరిగిన బ్యాడ్మింటన్ పోటీల్లో వల్లూరు జట్టుపై సింహాద్రి జట్టు విజయం సాధించింది.

వేధింపులు సరికాదు

యైటింక్లయిన్‌కాలనీ జూలై 8: మైనింగ్ స్టాఫ్ సిబ్బందిపై యాజమాన్యం వేధింపులకు పాల్పడడం సరికాదని ఏఐటీయూసీ ఆర్జీ-2 బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్ అన్నారు. సోమవారం ప్రెస్ భవన్‌లో మైనింగ్ స్టాఫ్ ఏరియా కార్యదర్శి చంద్రగిరి సాగర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఇటీవల యాజమాన్యం ఎల్లో, రెడ్ కార్డుల పేరుతో మైనింగ్ స్టాఫ్ సిబ్బందికి చార్జీషీట్లు జారీ చేయడం అన్యాయమన్నారు. యాజమాన్యం, కార్మికుల మధ్య అనుసంధానంగా ఉండి సంస్థ భవిష్యత్ కోసం పని చేస్తున్న ఉద్యోగులపట్ల వేధింపులకు పాల్పడడం సరికాదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం ఎల్లో, రెడ్ కార్డుల రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఎల్. ప్రకాశ్, రాజరత్నం, బీ.అన్నారావు, బుర్ర తిరుపతి, సాంబశివరావు, మదన్‌మోహన్, జాడీ మోహన్, పిల్లి రాజేందర్, సంపత్ రెడ్డి, అంజనేయులు, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, Marampelly Srinivas R/o. Nookapalle, Jagtial, T.G. Have changed my Surname as MARAMPALLI SRINIVAS S/o MARAMPALLI MEENAIAH.
NTK-00000

CHANGE OF NAME

★Bojja Gattu Mohan S/o Venkaiah, H.no. 3-37, (v) Ashireddypelli, (m) Chandurthi Dist Rajanna Sircilla my Surname was changed as Gattu Mohan S/o Venkaiah.
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

నాటిన ప్రతి మొక్కనూ కాపాడాలి

కాల్వశ్రీరాంపూర్, జూలై 8: వనమహోత్సవంలో మొక్కలు నాటి, కాపాడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. మడిపల్లి కాలనీ, పెగడపల్లిలో అదనపు కలెక్టర్ అరుణశ్రీ సోమవారం పర్యటించారు. అభివృద్ధి పనులను పరిశీలించారు. పెగడపల్లిలో మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘం సభ్యుల ద్వారా నిర్వహిస్తున్న స్టిచ్చింగ్ సెంటర్‌ను పరిశీలించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి రవూఫ్‌ఖాన్, డీఆర్డీఏ రవీందర్, ఎంపీడీవో రాంమోహనాచారి, ఎంపీవో గోవర్ధన్, ఏపీవో మంజుల, ఏఈ మల్లేశం, పంచాయతీ కార్యదర్శులు సంతోష్‌రెడ్డి, సౌజన్య, గ్రామస్థులు ఉన్నారు.

ఎరువుల దుకాణాల తనఖీ

రామగిరి, జూలై 8: పలు గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను ఏవో బండి ప్రమోద్ కుమార్ తనిఖీ నిర్వహించారు. అధిక ధరలకు ఎరువులు, పురుగు మందులు, విత్తన విక్రయించినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులు, పురుగు మందులు, విత్తన నాణ్యతపై అనుమానాలు ఉన్న వాటిని నమూనాలను సేకరించి, ప్రయోగశాలలకు పంపి పరీక్షలు చేయిస్తామని చెప్పారు.

నూతన బ్రిడ్జి నిర్మించాలని వినతి...

పెద్దపల్లి, జూలై8: పెద్దపల్లి బల్దియా 16వ వార్డు పరిధిలోని చందపల్లి - తుర్కలమద్దికుంట మధ్య ఎస్సారెస్పీ కాలువపై ఉన్న బ్రిడ్జి శిథిలావస్థలో ఉందని, నూతన బ్రిడ్జి నిర్మించాలని కౌన్సిలర్ రాజం మహంత కృష్ణ, సోమవారం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మహంత కృష్ణ మాట్లాడుతూ, 60 ఏళ్ల కింద ఎస్సారెస్పీ డీ -83 కాలువపై నిర్మించిన బ్రిడ్జి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, ఈ బ్రిడ్జిపై వాహనాలు రాకపోకలు సాగుతున్న నేపథ్యంలో కూలిపోయే ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

పెద్దపల్లి రూరల్, జూలై 8: అధికారులు, సిబ్బంది విధుల నిర్వహణ లో బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. జిల్లా కేంద్రంలోని పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. కలెక్టర్ వెంట స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ జడాల అరుణశ్రీ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నరేందర్, ఎంపీడివొ గుణ్ణాల శ్రీనివాస్‌గౌడ్,ఎంపీవొ సుదర్శన్ తదితరులున్నారు.

శిక్షణ అభ్యర్థులకు సర్టిఫికెట్లు పంపిణీ

గోదావరిఖని, జూలై 7: సింగరేణి సేవా సమితి ఆర్జీ-1 ఆధ్వర్యంలో 2022-23కు గాను నిరుద్యోగ యువత, మహిళలకు సీఎస్ఆర్ కింద చేపట్టిన వృత్తి శిక్షణ పొందిన మహిళలకు సోమవారం ఆర్‌సీఓ క్లబ్‌లో సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. హైదరా బాద్ ఖాదీ గ్రామోద్యోగ మహా విద్యాలయం నిర్వహించిన పరీ క్షల్లో 255 మంది ఉత్తీర్ణులు కాగా, ఆర్జీ-1 సింగరేణి సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మీశ్రీనివాస్, జీఎం చింతల శ్రీనివాస్ సర్టి ఫికెట్లను అందజేశారు.ఆర్జీ-1 ఏజీఎం పర్సనల్ లక్ష్మీనారాయణ, సేవా కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ డీ కిరణ్‌బాబు, ఏఐటీయూసీ సంయుక్త కార్యదర్శి రంగుశ్రీను, సీఎంవోఐఏ సెక్రటరీ రావుల దామోదర్, లేడీస్ క్లబ్ సెక్రటరీ చిలుక లక్ష్మీ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కేంద్రం బొగ్గు గనుల వేలాన్ని విరమించుకోవాలి

గోదావరిఖని, జూలై 7: కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనులను వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సోమవారం సింగరేణి వ్యాప్తంగా జీఎం కార్యాలయాల వద్ద రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ఆర్జీ-1 జీఎం కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆర్జీ-1 బ్రాంచి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలను ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ ప్రారంభించారు. అంతకుముందు జీఎం కార్యాలయం చౌరస్తాలోని మాదిరెడ్డి భాస్కర్‌రావు విగ్రహానికి యూనియన్ బ్రాంచి అసిస్టెంట్ సెక్రటరీ రంగు శ్రీనివాస్‌తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. నూతన బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం సింగరేణికి ఇవ్వకుండా వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐ, ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సింగరేణి వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. వెంటనే బొగ్గు గనులను వేలం వేయడాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మొదటి రోజు చేపట్టిన రిలే దీక్షలో జీడీకే వన్ ఇంక్లైన్ కార్మికులు 92మంది పాల్గొన్నారు. దీక్షలో ఏఐటీయూసీ ఆర్జీ-1 బ్రాంచి ఉపాధ్యక్షుడు సంకె అశోక్, పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, పిట్ కమిటీ నాయకులు ఉప్పులేటి తిరపతి, ఏగోలపు శకరయ్య, నేరెళ్లతిరుపతి, సిర్ర మలికార్జున్, నంది నరేశ్, మల్లయ్య, సురేశ్‌బాబు, కొప్పుల లింగయ్య తదితరులు ఉన్నారు.

ఏఐటీయూసీ ఆందోళన

యైటింక్లయిన్‌కాలనీ, జూలై 8 : ఆర్జీ-2 జీఎం కార్యాలయం ముందు రిలే నిరహార దీక్ష చేపట్టి నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తమ అనుకూల కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూరేలా బొగ్గు చట్టాలను సవరిస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో జీగురు రవీందర్, ప్రకాశ్, రాజరత్నం, అన్నారావు, బుర్రతిరుపతి, కోండ్ర సత్యనారాయణ, జాడీ మోహన్, పిట్టల మధు, చొప్పరి శంకర్, ఇల్లూటూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రామగిరి : వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఆర్జీ-3లో..

రామగిరి, జూలై 8: బొగ్గు గనుల వేలాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలలోని జీఎం కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. బొగ్గు బ్లాకులను వేలం వేయకుండా సింగరేణి సంస్థకే అప్పగించాలని డిమాండ్ చేశారు. దీక్షలో నాయకులు వైవి రావు, జూపాక రాంచందర్, వెంకటస్వామి, గంగాధర్, ఎన్‌వి రాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా మొక్కలు నాటండి..

రామగిరి, జూలై 8: మానవాళి మనుగడకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని సింగరేణి ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు అన్నారు. ఆర్జీ-3 ఏరియాలోని ఓసీపీ-1,2, భద్రకాళి ఆలయ ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జీఎం హాజరై ఉద్యోగులతో కలిసి 300 మొక్కలు నాటారు. సింగరేణిలోనే మొదటిసారిగా ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1లో వన మహోత్సవం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అందుకు ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ, అటవీ అధికారి బానోతు కర్ణలను అభినందించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి రామచంద్రారెడ్డి, ఐఎన్టీయూసీ ప్రతినిధి గడ్డం తిరుపతి, అధికారుల సంఘం అధ్యక్షులు వెంకటరమణ, ఏజీఎం శ్రీనివాసులు, ఇంజనీరు శేఖర్ బాబు, డీజీఎం బానోతు కర్ణ, పర్యావరణ అధికారి రాజారెడ్డి, పీఎం రవీందర్ రెడ్డి,వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత

ఫర్టిలైజర్‌సిటీ, జూలై 8: పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని, ఆర్ఎఫ్‌సీఎల్ సీజీఎం సుధీర్‌కుమార్ ఝా అన్నారు. సోమవారం ఎరువుల కర్మాగారం ప్రాంగణంలో నిర్వహించిన వన మహోత్సవంలో మొక్కలు నాటారు. ఇక్కడ ఆర్ఎఫ్‌సీఎల్ ఉన్నతాధికారులు, కార్మికులు ఉన్నారు.

ఆర్‌వీఆర్ కంపెనీలో నిరసన

యైటింక్లయిన్‌కాలనీ, జూలై 8: మా ఉద్యోగాలు మాకే ఇవ్వాలంటూ ఆర్జీ-2 పరిధిలోని ఓసీపీ-3 ప్రాజెక్టులో ఓబీ పనులు నిర్వహిస్తున్న ఆర్‌వీఆర్ కంపెనీలో స్థానికులు నిరసన తెలిపారు. రామగుండం కార్పొరేషన్ 12,13 డివిజన్‌లకు చెందిన కార్పొరేటర్ చుక్కల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఓసీపీ-3 ప్రభావిత విఠల్‌నగర్ ప్రాంత నివాస ప్రజలు ఆర్‌వీఆర్ సంస్థ వద్ద నిరసన తెలిపారు. ప్రైవేట్ సంస్థ యాజమాన్యం దిగి వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే గోదావరిఖని టూ టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని స్థానిక ప్రజలతో చర్చించి యాజమాన్యంతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

బాధ్యతల స్వీకరణ

జ్యోతినగర్, జూలై 8: రామగుండం ఎన్టీపీసీ యూనిట్ సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాడెంట్‌గా ఆంజనేయరాజు సోమవారం రామగుండం ఎన్టీపీసీలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఉన్న సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాడెంట్ ఎన్‌కే సింగ్ బదిలీతో హైదరాబాద్ శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్‌లో అసిస్టెంట్ కమాడెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆంజనేయరాజుకు డిప్యూటీ కమాడెంట్‌గా పదోన్నతి బదిలీతో ఆయన బాధ్యతలు చేపట్టారు.

ఖనిలో కేటీఆర్ పర్యటన వాయిదా

గోదావరిఖని, జూలై 8: బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నెల 9న గోదావరిఖనిలో పర్యటించనుండగా వాయిదా పడినట్లు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేటీఆర్‌కు అత్యవసర పనుల దృష్ట్యా చేపట్టనున్న మహాధర్నాను వాయిదా చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదే రోజు 9వ తేదిన సాయంత్రం 4గంటలకు టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో సదస్సు నిర్వహించడానికి నిర్ణయించామన్నారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా మాజీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరుకానున్నట్లు తెలిపారు. టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ, డివిజన్ కమిటీ, ఫిట్ కమిటి నాయకులు, ప్రతినిధులు, ఉద్యోగులు సకాలంలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

బీఆర్ఎస్ కార్యకర్తకు సన్మానం

బీఆర్ఎస్ కార్యకర్త సాయినాథ్‌ను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే

ఎలిగేడు, జూలై 8: పార్టీ ఆవిర్భావం నుంచి పని చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్త కవ్వంపెల్లి సాయినాథ్‌ను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పెద్దపల్లిలోని తన కార్యాలయంలో సోమవారం సన్మానించారు. అంకితా భావంతో పనిచేసిన ప్రతి కార్యకర్తకు గౌరవం దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి-మోహనరావు, పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రఘువీర్‌సింగ్, నాయకులు ఉప్పు రాజ్‌కుమార్, కార్యకర్తలు తదితరులున్నారు.

మాజీ ఎంపీపీ, వైస్ ఎంపీపీకి సన్మానం